ప్రజాశక్తి

శనివారం 31 డిసెంబర్ 2022 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

రద్దయిన పింఛన్లు, రేషన్‌కార్డులు

పునరుద్ధరించాలి

- ప్రత్యేక బృందాలు విచారణ జరపాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన పింఛన్లు, రేషన్ కార్డులను పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుంటిసాకులతో అర్హులకు అందుతున్న సంక్షేమ పథకాలను రద్దు చేయడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా కార్యదర్శివర్గసభ్యులు జివి కొండారెడ్డి అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశంలో చేసిన తీర్మానాలను జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ వెల్లడించారు. ప్రత్యేక సర్వే బందాల ద్వారా విచారణ జరిపి రద్దయిన సంక్షేమపథకాలకు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి అర్హులకు దక్కుతున్న సంక్షేమపథకాలలో కొందరివి రద్దు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈవిషయమై పలురకాల కుంటిసాకులు చెబుతుందని, . భూములు లేకున్నా భూములు ఉన్నాయని రికార్డులు చూపిస్తున్నారన్నారు. ఒకరి పేరు పై అనేక విద్యుత్ కనెక్షన్లు ఉంటున్నట్లు చెబుతున్నారని, వయస్సును తారుమారు చేస్తున్నారన్నారు. నెలనెలా రేషన్ తీసుకుం టున్నా రేషన్ కార్డు సమాచారం. రికార్డులో లేదని పింఛను తొలగిస్తున్నారన్నారు. తమది పారదర్శక ప్రభుత్వమని, క్షేత్రస్థాయిలో గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ అద్భుత ఫలితాలు ఇస్తుందని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఆచరణలో కనీస సమాచారాన్ని కూడా గుర్తించలేకపోతుందన్నారు. కంప్యూటర్ ద్వారా తప్పుడు సమాచారాన్ని గుర్తించి అర్హుల సంక్షేమ పథకాలను రద్దు చేస్తుందన్నారు. పేదలకు అన్యాయం చేస్తుందని, సంక్షేమ పాలన అంటున్న ప్రభుత్వం అర్హుల సంక్షేమ పథకాలను రద్దు చేయడం ద్వారా ఎవరికి సంక్షేమ ఫలితాలు అందిస్తున్నదో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని సంక్షేమ పథకాలు ఇవ్వడం, స్వాతంత్ర్యం కాలం నుంచి కొనసాగుతున్న అనేక సంక్షేమ పథకాలను రద్దుచేయడం వైసిపి ప్రభుత్వ విధానంగా ఉందన్నారు.. సంక్షేమపథకాలను అధికార పార్టీ సొంత ఖజానా నుండి ఇస్తున్నట్లు బాకా ఊదుకోవడం సరికాదని, ఆర్థిక సంక్షోభం, కొనుగోలు శక్తి పడిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం సంక్షేమపథకాల అమలుజేసి ప్రజలకు తోడ్పడడం ▶ 2లో

ఎన్నో మలుపులు..కుదుపులు..



- కీలక నిర్ణయాలతో ముగిసిన 2022 సంవత్సరం
- సహేతుకత లేని జిల్లా విభజనతో ప్రజలు మూడు ప్రాంతాలకు..
- రాజకీయంగా చూస్తే మంత్రి పదవి కోల్పోయిన 'బాలినేని'
- టిడిపికి మహానాడు ఉత్సాహం నింపినా..
- తీవ్ర విషాదంగా కందుకూరు ఘటన
- జిల్లా రైతులకు తీవ్ర నష్టం మిగిల్చిన మాండూస్ తుపాన్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నో మలుపులు.. కీలక నిర్ణయాలు.. విషాదాలు.. ఉత్సాహపూరిత ఘటనలు.. రాజకీయ కుదుపులు, పోరాటాలు.. ప్రకృతి వైపరీత్యాలు.. ఇలా అనేక అంశాలతో మిశ్రమ అనుభూతిని, చేదు తీపి జ్ఞాపకాలను మిగిల్చింది ఈ ఏడాది. 2022 సంవత్సరం నేటితో ముగియనుంది.కొత్తఏడాదికి స్వాగతం పలికేందుకు ప్రజానీకం సన్నద్ధమవుతోన్న తరుణం.ఏడాదిలో జరిగిన అనేక సంఘటనలు రాజకీయంగానూ ఆర్థిక సామాజిక కోణాల్లో విశ్లేషిస్తే ఎన్నో మరుపురాని అంశాలే ఉన్నాయి. చారిత్రక నిర్ణయాలుగా కూడా కొన్ని మిగిలాయి. పాలనాపరంగా తీసుకున్న నిర్ణయాలు ప్రజాభీష్టం ఏ మేరకు ఉన్నదనేదీ జిల్లా విభజనలో తేటతెల్లమైంది.ప్రజలు మరిచిపోని ఏడాదిగా 2022 జిల్లా చరిత్రలో నిలిచిందనడంలో సందేహం లేదు.

మూడు ముక్కలైన ప్రకాశం జిల్లా..

యాభై ఏళ్ల క్రితం మూడు జిల్లాల్లోని వెనుకబాటు ప్రాంతాలతో ఏర్పాటైన ప్రకాశం జిల్లా ఈఏడాది మళ్లీ మూడు ముక్కలైంది.జిల్లా విభజన హేతుబద్ధంగాలేని జిల్లా విభజనగా మిగిలింది.అన్ని పార్టీలు జిల్లాను రెండుగా అంటే మార్కాపురం, ఒంగోలు కేంద్రంగా చేయాలని పోరాటాలు చేపట్టాయి. తెలుగుదేశం, సిపిఎం, సిపిఐ,జనసేన పార్టీలు ఇదే నినాదంతో పోరాడాయి. వైసిపి ఎమ్మెల్యేలు కూడా మార్కాపురం జిల్లాకోసం లేఖలు ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం మొండిగానే పార్లమెంటు స్థానాల వారీగా జిల్లాలను చేశారు. కందుకూరు నియోజకవర్గం జనం కూడా ప్రకాశంలోనే ఉండాలని పోరాటాలు చేశారు.అన్నీ నిష్ఫలమయ్యాయి. రాజకీయప్రయోజనాలే ఇక్కడ కీలకంగా మారాయి.పాలనా సౌలభ్యం ఎండమావిగానే మారింది. జిల్లా విభజనవల్ల ఒరిగిందేమీ లేదని తేలింది. వాటి ఫలాలు ఆశించినస్థాయిలో లేవు.పశ్చిమాన మార్కాపురం జిల్లా నినాదం ప్రజల్లో ఇప్పటికీ ఉంది. అధికారంలోకి వస్తే మార్పులు చేస్తామని తెలుగుదేశం నేతలు చేసిన ప్రకటనలు ప్రజల మదిలో ఉన్నాయి. ప్రజలు, రాజకీయపార్టీల అభిప్రాయానికి వ్యతిరేకంగానే ఈ నిర్ణయం జరిగింది.

పాలకపక్షంలో పదనిసలు

రాజకీయంగా ఎన్నో కుదుపులు కనిపించాయి. ప్రధానంగా పాలకపక్షంలో జరిగిన ఘటనలు చర్చకు దారితీశాయి. మంత్రివర్గ విస్తరణలో బాలినేని మంత్రి పదవిపోయింది. ఆదిమూలం సురేష్‌ను కొనసాగించారు. బాలినేని అనుచరులు పోరాటాలకు దిగారు. రోడ్లపై టైర్లు తగల బెట్టారు. బాలినేని కూడా తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. దీంతో అధిష్టానం రంగంలోకి దిగి ఆయన్ను బుజ్జగించింది. బాలినేనికి ▶ 2లో

సిఐటియు రాష్ట్ర మహాసభలు

జయప్రదం చేయండి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్ పిలుపు
- కార్మిక చైతన్య యాత్ర ప్రచార జాతాకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలు భీమవరంలో జనవరి 2, 3, 4 తేదీలలో జరగనున్నాయని, వీటిని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ, కార్మిక చైతన్య యాత్ర ప్రచార జాత శుక్రవారం ఒంగోలు చేరుకుంది. స్థానిక మినీ స్టేడియం నుండి కార్మిక చైతన్య యాత్రకు సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలుకుతూ



ఒంగోలులో బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

బైక్ ర్యాలీ ఉద్యోగ ,కార్మికులు తో బైక్ ర్యాలీ నిర్వహించారు. మినీ స్టేడియం నుండి నెల్లూరు బస్టాండ్, కలెక్టరేట్ ,ట్రంక్ రోడ్డు మీదగా ,అద్దం బస్టాండ్, గుంటూరు రోడ్డు మీదుగా ఈ జాత వెళ్లింది. స్థానిక మున్సిపల్ నాలుగో డివిజన్ మస్టర్ పాయింట్ వద్ద కార్మిక చైతన్య యాత్ర సభ జరిగింది. సభకు సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి. మహేష్ అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. అజయ్ కుమార్ మాట్లాడుతూ జనవరి రెండో తేదీన భీమవరం పట్టణంలో భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ సభలో సిఐటియు అఖిలభారత అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కె హేమలత, తపన్‌సేన, కేరళ పరిశ్రమల శాఖ మంత్రి కె.రాజీవ్, సిఐటియు రాష్ట్ర నాయకత్వం ఉద్యోగులు కార్మికులు పాల్గొంటున్నారని తెలియజేశారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వ విధానాలకు, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమరశీలంగా పోరాటానికి సన్నద్ధంగా మహాసభలు ఒక వేదిక కానున్నాయన్నారు. ఈ మహాసభలలో వేలాదిక ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ▶ 2లో



ఒంగోలులో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్‌కుమార్



టంగుటూరులో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు రమాదేవి



మాట్లాడుతున్న పమిడి వెంకటరావు

పొగాకు రైతులను ఆదుకోవాలి

- బోర్డు వద్దకు రాయబారం
- రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాండూస్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పొగాకు రైతులను ఆదుకోవాలని వక్తలు డిమాండ్ చేశారు. జనవరి మొదటి వారంలో పొగాకు రైతులకు నష్టపరిహారం కోరుతూ పొగాకు బోర్డు కార్యాలయం వద్దకు రాయబారం వెళ్ళాలని నిర్ణయించారు. మాండూస్ తుఫాన్‌తో దెబ్బతిన్న పొగాకు రైతులను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 49,735 ఎకరాలలో పొగాకు పంట దెబ్బతినగా, 45,325 ఎకరాలలో పంట పూర్తిగా, 4409 ఎకరాలలో పాక్షికంగా పంట దెబ్బతిందన్నారు. పూర్తిగా దెబ్బతిన్న పొగాకులో ఎక్కువ భాగం పీకివేశారన్నారు. దెబ్బతిన్న పంటను సమగ్రంగా గుర్తించలేదన్నారు. దిగుబడి ఎకరాకు 4 క్వింటాళ్ళకు తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. అఖిల భారత రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిషేధపు పంటలో చూపించి ఫసల్ బీమా పథకాన్ని వర్తింప చేయటం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఎక్సైజ్ డ్యూటీ, విదేశీ మారక ద్రవ్యం పొగాకు ద్వారా పొందుతూ రైతులను ఆదుకునే సమయంలో నిషేధపు పంటగా చెప్పటం రైతులను మోసం చేయటమేనన్నారు. రైతులకు రాయితీతో కూడిన రుణాలు రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. రంగా కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ గ్రోయర్స్ వెల్ఫేర్ నుంచి రైతులకు సాయం చేస్తామని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రకటించటం తప్పని ▶ 2లో

సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

రమాదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నిటిని ప్రైవేట్‌పరం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంగవరం, కష్ణపట్నం పోర్టులను, అదానికి అప్పగించారని, 25వేల కోట్ల విద్యుత్ జెన్‌కోను అప్పగించాలని కేబినెట్‌లో తీర్మానానికి ఉంచారన్నారు. ప్రతిరోజు దేశభక్తి జపం చేసే ,బిజెపి విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని దక్షిణ కొరియా పోస్కో కంపెనీకి కట్టబెట్టడానికి కుట్రలు చేస్తుందన్నారు. కార్మికులు ఐక్య పోరాట కమిటీ ఆధ్వర్యంలో సుమారుగా రెండు సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అడ్డుకుంటున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలు ఒక వేదిక కాబోతున్నయన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితి గొర్రె తోక బెత్తెడు చందంగా ఉందన్నారు. . గత 15 ఏళ్ళుగా కనీస వేతనాలలో మార్పు లేదని, s బోర్డును కూడా ప్రభుత్వం నియమించలేదన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ, ఆశా, మిడ్ డే మిల్స్ స్కీమ్‌లలో కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వేధింపులు పూనుకుంటుందన్నారు. వీరందరినీ కార్మికులుగా గుర్తించాలని గ్రాడ్యుటీతో సహా రిటైర్మెంట్ కల్పించాలన్నారు. బిల్డింగ్ వెల్ఫేర్ ఫండ్ ను1250 కోట్లు కార్మికుల ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా లాక్కుందన్నారు. బిల్డింగ్ కార్మికుల డబ్బులు వారికి ఖర్చు పెట్టాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలు మహాసభలో చర్చించి భవిష్యత్తులో ఉద్యోగ కార్మికుల ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, జివి కొండారెడ్డి, జిల్లా కార్యదర్శులు పి కల్పన, జి శ్రీనివాసులు ,బంకా సుబ్బారావు, టి రాము, వి మోజెస్, సిఐటియు ఒంగోలు నగర ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసులు, జి రమేష్, సహాయ కార్యదర్శులు శ్రీరామ శ్రీనివాసరావు, తంబి శ్రీనివాసులు, ఎస్ డి హుస్సేన్ ,మెడికల్ రిప్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.ఉదయ్ కుమార్ ,సిహెచ్ చిరంజీవి, నాయకులు బి సురేంద్ర, ఎన్ ఆంజనేయులు మున్సిపాలిటీ నగర నాయకులు, యు రత్నకుమారి, కె.సామ్రాజ్యం, కె బాలకృష్ణ, టి విజయ, కొర్నెపాటి శ్రీనివాసరావు, ముఠా నాయకులు అత్తింటి శ్రీనివాసులు, కె గోపి, వెంకట్రావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి సుబ్బారావు, ఎస్‌కే సుభాని, అంకమ్మరావు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి..

టంగుటూరు: వివిధ రంగాల ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమాదేవి డిమాండ్ చేశారు. ఈ నెల 21వ తేదీన చిత్తూరు జిల్లా కుప్పం నుండి బయలుదేరిన సిఐటియు రాష్ట్రజాతా శుక్రవారం టంగుటూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు రాష్ట్ర జాతాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం టంగుటూరు బస్‌స్టాప్ సెంటర్‌లో రమాదేవి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల పోరాటాల ఫలితంగా సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలు నేడు కార్పొరేట్ల వశమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. పనిచేసే కార్మికులకు 8 గంటల పని విధానాన్ని రద్దు చేయడంతో పాటు కనీస వేతనాన్ని కూడా కార్మికులకు అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. కార్మికుల సమస్యలపై రాష్ట్ర జాతాలో చర్చిస్తామని పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కార్మికులు రోడ్లు ఎక్కే పరిస్థితిని ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని ఆమె ఆవేదన చెందారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జనవరి 2, 3, 4వ తేదీలలో సిఐటియు ఆధ్వర్యంలో భీమవరంలో జరిగే రాష్ట్ర మహాసభలకు కార్మికులందరూ తరలిరావాలని రమాదేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి రాము, కెవిపిఎస్ జిల్లా నాయకులు వేశపోగు మోజెస్, మండల అధ్యక్షులు వై సురేష్, జివిబి కుమార్, పి శ్రీను, షేక్ సుభాన్, మల్లాల యానాది, టంగుటూరి వెంకట్రావు పాల్గొన్నారు.

అమ్మ ఐ హాస్పిటల్‌లో అత్యాధునిక వసతులు

హాస్పిటల్ ఎండిగా భరత్‌కు బాధ్యతలు ● జనవరిలో ప్రారంభిస్తున్నాం: డాక్టర్ అమృతపాణి

ప్రజాశక్తి-చీరాల

అమ్మ కంటి వైద్యశాలను, అత్యాధునిక పరికరాలను చీరాల ప్రాంత వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చి నూతన హంగులతో ప్రత్యేక కంటి వైద్య నిపుణులతో నూతన సంవత్సరంలో జనవరిలో ప్రారంభిస్తున్నట్లు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, డాక్టర్ వరకూటి అమృతపాణి అన్నారు. ఈ విషయమై స్థానిక అమ్మ ఐ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రాంగణంలో శుక్రవారం ఆయన ఆత్మీయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. తాను అమ్మ కంటి వైద్యశాలను ప్రారంభించి ఎన్నో వేల ఆపరేషన్లను పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారికి లాభం ఆశించకుండా సేవా దృక్పథంతో పనిచేశానని అన్నారు. అయితే నేడు చీరాల పరిసర ప్రాంత వాసులకు ఆధునిక



ఆత్మీయులకు తన కుమారుడు భరత్‌ను పరిచయం చేస్తున్న డాక్టర్ అమృతపాణి

వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చి గుంటూరు విజయవాడ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా చీరాల పట్టణంలోనే ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. సేవా దృక్పథంతో నూతనంగా ప్రారంభిస్తున్న అమ్మ ఐ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తన కుమారుడు భరత్‌ను చీరాల ప్రాంత వాసులకు పరిచయం చేస్తున్నానన్నారు. తనను ఆదరించిన విధంగానే తన కుమారుడిని కూడా ఆదరించి హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద, మధ్యతరగతి, దారిద్ర్య రేఖకు దిగువుగా ఉన్న అందరికీ తమ హాస్పిటల్ ద్వారా కంటి సమస్యలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి తాడివలస దేవరాజు, ప్రజా సంఘాల నాయకులు గోసాల ఆశీర్వాదం మోహన్ కుమార్ ధర్మ, లక్ష్మీ నరసయ్య, ఊటుకురి వెంకటేశ్వర్లు, దేవరపల్లి కుమార్ బాబు, సిహెచ్ చిరంజీవి, దామర్ల శ్రీకష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. పొగాకు బోర్డు నిధి నుంచి రైతులకు సహాయం చేయాలని సూచించిందని, ఆ విధంగా గతంలో చేశారన్నారు. వెల్ఫేర్ నిధి నుంచి కాకుండా బోర్డు నిధి కోసం రైతు నాయకులు కృషి చేయాలన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన పొగాకు రైతు నాయకులు మూలె వెంగయ్య, బలిజేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిసిపల్లి, కలిగిరి ప్రాంతాలలో కూడా పొగాకు తోటలు బాగా దెబ్బతిన్నాయన్నారు. కందుకూరు వేలం కేంద్రం పొగాకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మాదాల రమణయ్య మాట్లాడుతూ బోర్డు నిధిలో రైతులను ఆదుకోవచ్చని, ఇందుకోసం కేంద్రం కృషి చేయాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో నష్టపరిహారం ఇవ్వాలని, వాతావరణ బీమా వర్తింప చేయాలని కోరారు. సమగ్రంగా పంట నష్టం గుర్తించాలని, కౌలు రైతులను గుర్తించి వారికే నష్టపరిహారం అందించాలని, పూర్తిగా దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.25 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, వడ్డీ రాయితీతో కూడిన రుణాలు రీషెడ్యూల్ చేయాలని, మరలా బ్యారన్‌కు రూ.లక్ష వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, పంటల బీమాను పొగాకుకు వర్తిం చేయాలని తీర్మానించారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, రైతు కూలి సంఘం నాయకులు పరిటాల కోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, పెంట్యాల హనుమంతరావు, కనపర్తి సుబ్బారావు, సిఐటియు నాయకులు కాలం సుబ్బారావు, బంకా సుబ్బారావు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేద్దాం

ప్రజాశక్తి-మద్దిపాడు

యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని తెలుగు దేశం పార్టీ మద్దిపాడు మండల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించనున్న కుప్పం టూ ఇచ్ఛాపురం పాద యాత్రను జయప్రదం చేయాలని మండల బిసి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎస్ అనిల్‌కుమార్, ప్రభాకరరావు పిలుపునిచ్చారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూల మాలలుచేసి పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుప్పం టూ ఇచ్ఛాపురం వరకు 4000 కిలోమీటర్లు 400రోజులు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో రావి ఉమామహేశ్వరరావు, చింతల శ్రీనివాసరావు, రావి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకికి రైలు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-అద్దంకి: అద్దంకి పట్టణానికి రైల్ కనెక్టివిటీని కల్పించాలని జాతీయ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కౌన్సిల్ మెంబర్ చిన్ని గంగాధరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అద్దంకి పట్టణ జనాభా దాదాపుగా 65 వేల పైచిలుకు ఉందని అన్నారు. 50వేల పైచిలుకు జనాభా ఉన్న పట్టణాల్లో రైల్వే మార్గాన్ని ఏర్పరచడం వంటి సాధ్యాసాధ్యాలను పరిశీలించవలసింది గా దేశంలోని అన్ని రైల్వే జోన్లు యొక్క అధికారులకు సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిపారు.

ఎన్నో మలుపులు.. కుదుపులు..

(మొదటిపేజీ తరువాయి)

కో ఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించారు. ఆయన గౌరవానికి భంగం కలుగకుండా ప్రోటోకాల్ పదవి కేటాయించారు.ఈ పరిణామాలు మంత్రి ఆదిమూలం సురేష్, ఇటు బాలినేని మధ్య కూడా సమన్వయాన్ని దెబ్బతీశాయి.పార్టీలో ఐక్యత లోపించింది.అనేక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా వర్గాలు తెరపైకి వచ్చాయి. గడపగడపకు కార్యక్రమంలో ఇవి ప్రస్ఫుటమయ్యాయి. ఇప్పటికీ ఈ అంతరాలు కొనసాగుతున్నాయి.ఇక సిఎం జగన్ గతం కన్నా ఎక్కువసార్లు జిల్లాకు వచ్చారు. వెలుగొండను వచ్చేఏడాది పూర్తిచేసి ప్రారంభిస్తామని ప్రకటించారు. వైపాలెం రెండు సార్లు వచ్చారు. ఒంగోలు, చీమకుర్తిలో సభల్లో పాల్గొన్నారు. దర్శికి ఎమ్మెల్యే కుమారుడి వివాహ రిసప్షన్‌కు హాజరయ్యారు.

తెలుగుదేశంలో మహానాడు జోష్.. ఆఖరులో..

తెలుగుదేశం పార్టీలో ఈఏడాది ఒంగోలు జరిగిన మహానాడు మంచి ఉత్సాహాన్ని ఇచ్చింది. పాలకపక్షంలోనూ చర్చకు దారితీసింది.భారీగా జనం తరలిరావడంతో సభఅనుకున్న దానికన్నా బాగా జరిగిందన్న చర్చ పార్టీలో నడిచింది.ఎమ్మెల్యేలు, జిల్లా నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బహిరంగ సభకు ఆపార్టీకి మంచి మైలేజీ ఇచ్చింది.నిస్తేజం వీడేలా చేసింది. అదే ఊపుతో ఇటీవల వరకూ పార్టీ నుంచి బాదుడే బాదుడు..ఇపుడు ఇదేం ఖర్మ అనే పేర్లతో ఆందోళనా కార్యక్రమాలు కొనసాగించారు.అయితే కందుకూరు సంఘటన పార్టీ చరిత్రలోనే విషాద ఘటనగా మిగిలింది. చంద్రబాబు సభలో తొక్కిసలాట జరిగి 8 మంది చనిపోవడం ఇదే ప్రథమం. వెంటనే ఆయన స్పందించి బాధిత కుటుంబాలకు ఓదార్పు ఇచ్చారు. భారీగానే ఆర్థికసాయం చేశారు. అన్ని కుటుంబాలకు వెళ్లి వారిని ఓదార్చారు. ఏదేమైనా ఏడాది ఆఖరులో ఈ సంఘటన పార్టీ నేతలకు చేదుఅనుభవాన్నే మిగిల్చింది.

జిల్లా రైతులను నట్టేటముంచిన మాండూస్ తుఫాను

ఏడాది చివర్లో మాండూస్ తుఫాను రైతులను నట్టేటముంచింది. లక్ష ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.నష్టం ఎంతనేది అంచనాలు వేయలేదు. అన్ని పంటలు కలిపి రూ.500 కోట్లకుపైగానే నష్టం జరిగినట్లు అంచనా. పొగాకు రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారు. ఇప్పటికే అనేకచోట్ల తోటలను పీకేశారు. ఎకరాకు రూ.50వేలు వరకూ పెట్టుబడి నేలపాలైంది. 69వేల ఎకరాల్లో ఇతర పంటలు దెబ్బతిన్నాయి. రైతులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇక గుండ్లకమ్మ రిజర్వాయర్ గేట్లు దెబ్బతిని ఈఏడాది నీరంతా వృథాగా పోయింది. పంటలకు నీరందలేదు. రైతులకు ఇలా కూడా నష్టం జరిగింది.

ఇలా ఎన్నో కీలక మలుపులు నిర్ణయాలతో ఈ ఏడాది ఈ రోజుతో ముగియనుంది. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ....

రద్దయిన పింఛన్లు, రేషన్‌కార్డులను పునరుద్ధరించాలి

(మొదటిపేజీ తరువాయి)

తమ బాధ్యతగా గుర్తించాలని ఆయన గుర్తు చేశారు. అర్హులు సంక్షేమపథకాలు పొందడం హక్కని, రాష్ట్ర ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవా లన్నారు. జిల్లాలో రద్దయిన సంక్షేమపథకాల లబ్దిదారులపై ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసి విచారణ జరపాలని, సాంకేతిక కారణాలను సరిదిద్ది రద్దయిన కార్డులు, పింఛన్లను పునరుద్ధరించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కంకణాల ఆంజనేయులు, షేక్ మాబు, చీకటి శ్రీనివాసరావు, ఎం. రమేష్, ఊసా వెంకటేశ్వర్లు, డి. సోమయ్య, వెల్లంపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

రైల్వే స్థలాల్లో అక్రమ కట్టడాలు కూల్చివేత

- బావురుమన్న బాధితులు - భారీగా మోహరించిన రైల్వే, సివిల్ పోలీసులు

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక రైల్వేస్టేషన్ పడమరవైపు సంతరావూరు రోడ్డు వెంట ఉన్న అక్రమ కట్టడాలను రైల్వే అధికారులు కూల్చివేశారు. శుక్రవారం ఉదయం ఆరు గంటలకే పొగమంచులోనే అధికారులు పక్కా భవనాలను కూల్చివేశారు. బాపట్ల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మణికంఠ, రైల్వే సర్వేయర్ అధికారులు చీరాల రేల్వే సిఐ వి శ్రీనివాసరావు, సివిల్ రూరల్ సిఐ ఎ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సిబ్బంది పొక్లెయిన్లు, క్రేన్ల సాయంతో కూల్చివేశారు. బాధితులకు ఇళ్లలోని సామాన్లు తీసుకొనేందుకు అధికారులు



ఇళ్లను కూల్చివేస్తున్న దృశ్యం

సమయం ఇచ్చారు. బాధితులకు సంవత్సరం క్రితం నుంచి ఇప్పటి వరకు మూడుసార్లు రైల్వే అధికారులు నోటీసులు జారీ చేశారు.కిలో మీటరు పొడవున సర్వే నెంబర్ 331/759.52 నుంచి 332/667.74 వరకు ఉన్న రైల్వే ఆక్రమణలను తొలగించారు. మొత్తం 34 పక్కా కట్టడాలు తొలగిం చారు. సంతరావూరు వెళ్లేందుకు ప్రయాణికులు వేచి ఉండే షెల్టర్‌ను కూల్చివేశారు. స్థానికులు తిరుపతమ్మ దేవస్థానం గుడిని కూల్చవద్దని, మూలవిరాట్ విగ్ర హం పున: ప్రతిష్టించుకోవడానికి గడువు కావాలని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు రోజుల్లో పూజ క్రతువును పూర్తి చేసుకొనేందుకు అధికారులు గడువు ఇచ్చారు.

దిగువమెట్ట చోరీ కేసులో నిందితుల అరెస్టు

425 గ్రాముల బంగారం, 2.75 లక్షల నగదు స్వాధీనం: ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ప్రకాశం జిల్లా దిగువమెట్ట గ్రామం వద్ద బంగారు దుకాణాల వారి వద్ద దోపిడీ చేసిన ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. వారివద్ద నుంచి 2.75 లక్షల రూపాయల నగదు, 475 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఎస్‌పి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. విజయవాడ, నరసరావుపేటకు చెందిన వివిధ బంగారు వ్యాపారులు శనివారం నంద్యాల చుట్టు పక్కల ప్రాంతాలకు వచ్చి ఆభరణాలు అమ్ముకోవడం, ఆర్డర్లు తీసుకోవడం వంటివి చేసుకుని వెళుతుంటారు. అదే క్రమంలో ఎస్‌జెఎస్ జ్యూలరీ దుకాణదారుని బోలేరో వాహనంలో శనివారం రాత్రి 10 గంటలకు నంద్యాల నుంచి విజయవాడకు బయలుదేరారు. వారు దిగువమెట్ట ఫారెస్ట్ చెక్‌పోస్టు వద్దకు రాగానే స్విఫ్ట్ డిజైర్ వాహనంలో ఆరుగురు యువకులు వచ్చి కారును అడ్డగించి దాడి చేసి రూ.7 లక్షల నగదు, 425 గ్రాముల బంగారు ఆభరణాలతో వాహనంతో ఉడాయించారు. దీనితో



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి

బాధితులు గిద్దలూరు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దీనితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయిలు నరసరావుపేట మండలం, పాతూరు గ్రామానికి చెందిన కల్లగుంట కాళీ, నరసరావు పేట మండలం పాలపాడు గ్రామానికి చెందిన పతి సురేష్, రొంపిచర్ల మండలం, విప్పర్లరెడ్డిపాలెంకు చెందిన చీమల వేమారెడ్డి (పరారీలో ఉన్నాడు), చిలకలూరిపేట మండలంకావూరు గ్రామానికి చెందిన కుందాల మనోహర్, పిడుగురాళ్ళ మండలం, జానపాడుకు చెందిన మిట్టుపల్లి శ్రీకాంత్ (పరారీలో ఉన్నాడు), చిలకలూరిపేట కళామందిర్ సెంటర్‌కు చెందిన తుపాకుల వెంకటేష్, ఈపూరుమండలం, ముప్పాళ్ళ గ్రామానికి చెందిన పఠాన్ చాంద్‌బాషా ముఠాగా ఏర్పడి దోపిడీకి పాల్పడినట్లు తెలిపారు. అందులో రెండో నిందితుడు సురేష్ గతంలో మూడు సంత్సరాలు విజయవాడలోని బంగారు దుకాణంలో పనిచేసిన అనుభవంతో వారి కదలికల గురించి తెలుసు కనుక ఎ1 నిందితుడు కాళీతో కలసి పథకం ప్రకారం దోపిడీకి పాల్పడినట్లు తెలిపారు. కేసు ఛేదించడంలో ఎస్‌పి క్రైం ఆధ్వర్యంలో దిశ డిఎస్‌పి, ఎస్‌డిపిఓ మార్కాపురం, గిద్దలూరు, మార్కాపురం, కంభం, ఒంగోలు రూరల్ సిఐ ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి కేసు ఛేదించారు. నిందితులను గిద్దలూరు సిఐ ఫిరోజ్ శుక్రవారం ఉదయం నరసరావుపేటలో అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ చూపిన సిబ్బందిని జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ అభినందించారు.

పార్టీ మీటింగులకు హాజరుకాకపోతే తొలగిస్తాం

వాలంటీర్లను హెచ్చరించిన వైసిపి నియోజకవర్గ పరిశీలకులు వరప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-పంగులూరు

వైసిపి నిర్వహించే సభల్లో గ్రామ వాలంటీర్లు విధిగా పాల్గొనాలని, అలా పాల్గొనకపోతే వారిని వెంటనే తొలగిస్తామని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గం పరిశీలకులు అరిమండ వరప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. వాలంటీర్లలో 90 శాతం మంది వైసిపి పార్టీకి చెందిన వారని, మిగతా పది శాతం వారు కూడా తప్పకుండా మనసు మార్చుకుని తమ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని, అలా పాల్గొనకపోతే ఒకటి, రెండుసార్లు చూసి తొలగిస్తామని అన్నారు. శుక్రవారం పంగులూరులోని తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణ మండపంలో జరిగిన వైసిపి సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో వరప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పనిచేయాలని అన్నారు. శాప్ నెట్ చైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ నియోజవర్గంలో వాలంటీర్ పాత్ర కీలకంగా ఉందని, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు ఎన్నికల్లో తమ విజయానికి కృషి చేయాలని కోరారు. మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ అద్దంకి నియోజక వర్గంలో తమకు, తమ కుమారునికి, తమ పార్టీకి వ్యతిరేకంగా అనేకమంది చెప్పవచ్చని, అయితే వారందరినీ పిలిపించి తన ముందు తాము చేసిన తప్పేమిటో తెలియజేయమనాలని పరిశీలకులు వరప్రసాద్‌రెడ్డిని కోరారు. అనంతరం వరప్రసాద్‌రెడ్డిని, గరటయ్యను, కృష్ణ చైతన్యను, శాలువాలు కప్పి సన్మానించారు. జడ్‌పిటిసి రాయిని



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నియోజకవర్గ పరిశీలకుడు వరప్రసాద్ రెడ్డి

ప్రమీల, మండల వైస్ ప్రెసిడెంట్ ఎర్రం శ్రీనివాస్‌రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు, వైసిపి మండల బీసీ సెల్ కన్వీనర్ భాస్కర్‌రాజు, పంగులూరు మండల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు, పంగు లూరు సొసైటి అధ్యక్షులు రావూరి రంగారావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: గ్రామ కన్వీనర్లు, వాలంటీర్లు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సూచించారు. చెరుకుపల్లి మండల నూతన కన్వీనర్లు, వాలంటీర్ల సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో మోపిదేవి మాట్లాడారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్, జడ్పిటిసి సభ్యులు మర్రివాడ పావని ప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పైనం రంగారెడ్డి, చెన్ను కోటేశ్వరరావు, రావూరి శివ నాగేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.

వెటర్నరీ అసిస్టెంట్ మృతి పట్ల ఆందోళన

ప్రభుత్వ వైద్యశాల వద్ద ఉద్రిక్తత

ప్రజాశక్తి-మార్టూరు రూరల్



జాన్‌దీన్‌దయాళ్ (ఫైల్)

వెటర్నరీ అసి స్టెంట్‌గా పనిచేస్తున్న తమ కుమారుడి బలవన్మరణం పట్ల వాస్తవాలు వెలికి తీయాలంటూ గురువారం ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందిన జాన్ దీనదయాళ్ తలిదండ్రులు, బంధువులు మార్టూరు ప్రభుత్వ వైద్యశాల పోస్ట్‌మార్టం కేంద్రం వద్ద ఆందోళనకు ప్రయత్నించిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రవీంద్రారెడ్డి, మృతుడి బంధువులు కధనం ప్రకారం.. మార్టూరు అంబేద్కర్ కాలనీకి చెందిన పల్లపాటి జాన్ దయాళ్ చిలకలూరిపేటలోని పశువుల సంచార అంబులెన్సులో వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేసున్నాడు. గురువారం అతని ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందిన సంగతి పాఠకులకు తెలిసిందే.. స్థానిక ప్రభుత్వ వైద్య శాలలో శుక్రవారం పోస్ట్ మార్టం నిర్వ హించే క్రమంలో మృతుడి బంధువులు జాన్ దయాళ్ మృతి పట్ల తమకు అనుమానాలు ఉన్నాయని, అతనితో పాటు చిలకలూరిపేట పశువుల అంబులెన్సులో పనిచేస్తున్న సహోద్యోగులపై అనుమానాలున్నట్లు ఆరోపిస్తూ ఆందోళనకు దిగడంతో వైద్యశాల వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

సమాచారం అందుకున్న ఎస్ఐ రవీంద్రారెడ్డి మతుడి బంధువులకు సర్దిచెప్పి చిలకలూరిపేటకు చెందిన జాన్ దయాళ్‌తో కలిసి పనిచేస్తున్న సిబ్బందిని పిలిపించి విచారిస్తామని పోస్ట్‌మార్టం నివేదికలో వాస్తవాలు వెలుగు చూస్తాయని, ఆందోళన చెందాల్సిన పనిలేదని సర్దిచెప్పడంతో మృతుడి బంధువులు ఆందోళన విరమించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

భార్యాభర్తలకు గాయాలు

ప్రజాశక్తి-కురిచేడు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా భార్యాభర్తలకు గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలోని బోధనంపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని పెనగమూరు గ్రామం వద్ద జరిగింది వివరాలల్కో దర్శి మండలం తూర్పు వెంకటాపురం గ్రామానికి చెందిన చింతలచెరువు వెంకటేశ్వర్లు(35) తన ద్విచక్ర వాహనంపై కురిచేడు వస్తున్నాడు. అలాగా మరో వాహనంపై మండలంలోని పడమర నాయుడుపాలెం గ్రామ కార్యదర్శి షేక్ షమీ తన భర్తతో కలిసి కురిచేడుకు వస్తుండగా నరసరావు పేట నుంచి దర్శికి వస్తున్న కారు వీరిని ఢీ కొట్టింది. చింతలచెరువు వెంకటేశ్వర్లు అక్కడిక్కడే మృతి చెందారు. భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మరో నాయుడుపాలెం కార్యదర్శి షమీ్మ భార్యాభర్తలకు గాయాలు కావడంతో వారిని దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంగాభవాని అమ్మవారి గుడిలో చోరీ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మండలంలోని కొత్తకోట గ్రామంలో గురువారం రాత్రి గంగాభవాని అమ్మవారి గుడిలో చోరీ జరిగింది. అమ్మవారి గుడిలోని హుండీని గుర్తు తెలియని దుండగులు ఊరి బయటకు తీసుకెళ్లి పగలగొట్టి అందులో ఉన్న దాదాపు రూ.15వేల నగదు అపహరించారు. చిల్లర నాణేలను మాత్రం హుండీలోనే వదిలేసి నోట్లను తీసుకెళ్లారు. గ్రామస్తులు రోజు మాదిరిగా గుడి గేట్లు తెరవగా హుండీ కనిపించకపోవడంతో గ్రామస్తులు చుట్టూ ప్రాంతాల్లో గాలించగా ఊరి బయట తాళం పగులగొట్టబడి ఉంది. చోరీకి గురైన హుండీని గ్రామస్తులు తిరిగి గుడిలో అమర్చి, పోలీసులకు సమాచారం ఇచ్చారు.

రెండు వరి కుప్పలు దగ్ధం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని సురేపల్లి పంచాయతీ పరిధిలోని తాతావారిపాలెం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఇరువురు రైతులకు చెందిన రెండు వరి కుప్పలు అగ్నికి ఆహుతయ్యాయి. గ్రామానికి చెందిన పడమట రాంబాబు, సుబ్రహ్మణ్యంకు చెందిన 3 ఎకరాల వరి కుప్పలను గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించి ఉంటారని బాధిత రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం ఇదే ఇరువురు రైతులకు చెందిన వరి గడ్డి వాములకు కూడా నిప్పు పెట్టి దగ్ధం చేసినట్లు వారు పేర్కొన్నారు. కాగా సంఘటన సమాచారం అందుకున్న ఎస్ఐ సురేష్, గ్రామ సర్పంచ్ మోర్ల సత్యనారాయణ, ఆర్ఐ సురేష్ కాలిపోయిన వరి కుప్పలను పరిశీలించారు.

సమస్యలతో విద్యార్థులు సతమతం

ప్రజాశక్తి-నిజాంపట్నం

నిజాంపట్నం బీసీ గురుకుల బాయ్స్ పాఠశాలలో విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎన్ శివశంకర్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం నిజాంపట్నం బిసి బాయ్స్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల దగ్గరకు వెళ్లి వారి నిరసనకు మద్దతు తెలిపిన నిజాంపట్నం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎన్ శివశంకర్‌రావు విద్యార్థులతో మాట్లాడి వాళ్ల సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారంపై ప్రిన్సిపాల్ గారితో చర్చించారు. ప్రిన్సిపాల్ స్పందించి ఈ సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ తారక రామకృష్ణ పాల్గొన్నారు

9 మంది జూదరులు అరెస్టు

ప్రజాశక్తి -శింగరాయకొండ

సోమరాజుపల్లి పంచాయతీలోని తిరుమల పట్టాభి నగర్‌లో శుక్రవారం నాడు పేకాట జూదరులను పోలీసులు అరెస్ట్ చేశారు. వేరువేరుగా రెండుచోట్ల దాడులు చేయగా 9 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఫిరోజా ఫాతిమా తెలిపారు. ఒకచోట నలుగురు పేకాట ఆడుతుండగా వారి వద్ద నుంచి రూ.3,052, మరోచోట ఐదుగురు జూదరులను అరెస్టు చేయగా వారి వద్ద నుంచి రూ.5,155 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

రాష్ట్ర స్థాయికి బొమ్మనంపాడు విద్యార్థులు

ప్రజాశక్తి-అద్దంకి

బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిన్న కందుకూరు బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన టెన్నికాయిట్ జిల్లా సెలక్షన్లలో పాల్గొని విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి సెలక్షన్‌లో ఎంపికయ్యారు. అండర్ 14 బాలికల విభాగంలో 8వ తరగతి విద్యార్థిని ప్రత్తిపాటి భవ్యహర్షిత జిల్లా విజేతగా నిలిచి ఎన్‌టిఆర్ జిల్లాలో జరిగే రాష్ట్ర సెలెక్షన్లకు ఎంపికయ్యింది. అండర్ 17 బాలుర విభాగంలో 10వ తరగతి విద్యార్థి పనర్పుల హేమంత్, బాలికల విభాగంలో 10వ తరగతి విద్యార్థిని చెన్నుపాటి వైష్ణవి జిల్లా స్థాయిలో రన్నర్స్‌గా నిలిచి అనకాపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి సెలక్షన్‌కు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన పీఈటీ కురుగంటి హనుమంతరావును పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ నాగేశ్వరరావు అభినందించారు. వీరు రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ చూపి విజేతలై మన పాఠశాల పేరును, మన ఊరి పేరును నిలబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోవి శ్రీనివాసరావు, నూకతోటి కుమారస్వామి, పి శంకరరావు, జ్యోతి శ్రీమన్నారాయణమూర్తి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బాచిన కృష్ణ చైతన్య తదితరులు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మేదరమెట్ల: 2023 ప్రజాశక్తి క్యాలెండర్‌ను మేదరమెట్ల ఎస్‌బి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ శాప్ నెట్ ఛైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ బాచిన కృష్ణ చైతన్య ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సాదినేని మస్తాన్ రావు, జంపు హరిబాబు, జి ఆనందబాబు, జజ్జర అనందరావు, అల్లడి ఆంజనేయులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ ముందంజ

ప్రజాశక్తి-కర్లపాలెం: ఉపాధ్యాయుల సంక్షేమ కోసం యుటిఎఫ్ ముందుంటుందని యుటిఎఫ్ నాయకులు ఎండి అక్రం ఘోరి అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ దగ్గర యుటిఎఫ్ క్యాలెండరు డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల యుటిఎఫ్ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ఘోరీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రతినిధులు సిహెచ్ ప్రభాకర్, ఈ పోలీసురావు, వైవి నారాయణ, బి భానుప్రకాష్, విజయ్ కుమార్, విమలమ్మ, జె రాజశేఖర్, సతీష్, డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో 'ఇదేమి ఖర్మ'పై ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వైసిపి పాలనతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని టిడిపి ఆరోపిస్తూ మన రాష్ట్రానికి ఇదేమిఖర్మ అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమం శుక్రవారం భట్టిప్రోలు, అద్దేపల్లి, గ్రామాలలో కొనసాగింది. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ అందజేత

ప్రజాశక్తి-పర్చూరు


పాఠశాలకు ప్రింటర్ అందిస్తున్న దృశ్యం

పర్చూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు రోటరీ సభ్యులు గడ్డిపాటి శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో రూ.15 వేల విలువైన కలర్ ప్రింటర్‌ను క్లబ్ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు పాఠశాలకు అందజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ కొద్ది రోజులలోనే పదో తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం అందజేస్తామని అన్నారు. కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కాసా అశోక్, కె ఆంజనేయులు, పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలి

ప్రజాశక్తి-పర్చూరు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

పర్చూరులో రైతు సంఘాల ఆధ్వర్యంలో నరిశెట్టి ఆచార్యులు అధ్యక్షతన కొల్లా వారి కళ్యాణ మండపం ఆవరణలో శుక్రవారం రైతు సదస్సు జరిగింది. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ రైతుల కోసం జరిగే ఉద్యమాల్లో తాను ముందుంటానని, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగిస్తే 50 గ్రామాలకు తాగు నీరు, సాగు నీరు అందుతుందని అన్నారు. దీనికి సంబంధించిన భూ సేకరణ నోటిఫికేషన్‌ను గుంటూరు కలెక్టర్ విడుదల చేశారని, బాపట్ల కలెక్టర్ కూడా వెంటనే భూ సేకరణ నోటిఫి కేషన్ విడుదల చేయాలని కోరారు. భూ సేకరణకు కావాల్సిన రూ.113 కోట్ల నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు రైతులు సహకరించాలని కోరారు. ఉభయ గోదావరి జిల్లాలలో పాడి పంటలు సస్యశ్యామలంగా ఉన్నాయంటే అది సర్‌ఆర్థర్ కాటన్ కృషియేనని కొనియాడారు. కార్యక్రమంలో పర్చూరు మల్లా శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి కోట హరిప్రసాద్, గడ్డిపాటి శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా సిపిఎం కార్యదర్శి గంగయ్య, రైతు సంఘం కార్యదర్శి తలపనేని రామారావు, పంబి సదానందరెడ్డి, తోకల కృష్ణమోహన్, గోరంట్ల రామకృష్ణ, బండి శంకరయ్య, సిఐటియు నాయకులు డి సుధీర్, వణుకూరి శ్రీనివాసరెడ్డి, కె నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.



సిఐటియు జాతాలో మాట్లాడుతున్న నాయకులు

కార్మిక వర్గంపై కేంద్ర రాష్ట్ర పభుత్వాల దాడి

ప్రజాశక్తి-చీరాల: దేశాభివృద్ధికి మూలం కార్మికులేనని, సర్వ సంపదలను సృష్టించే కార్మికవర్గంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడి చేస్తున్నాయని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ అన్నారు. వారి హక్కులను, కనీస వేతనాలను అమలు చేయకుండా కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గడియార స్తంభం సెంటర్లో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జరిగిన జాతలో పలువురు సిఐటియు నాయకులు మాట్లాడారు. శ్రామిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం జనవరి 2,3,4 తేదీలలో భీమవరంలో జరగనున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్మికులందరికీ కనీస వేతనాలు నెలకు రూ.26,000 అమలు చేయాలని, బోనస్ పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ, తక్షణమే చెల్లించాలని లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కార్యకలాపాలు పునరుద్ధంచాలని హమాలీ ఆటో ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని విశాఖ స్టీల్తో సహా కోర్టులు రైలు విద్యుత్ రంగాలను అమ్మడాన్ని అడ్డుకోవాలని పలు డిమాండ్లను చేశారు. కార్మికుల సంక్షేమం దేశ భవిష్యత్తు కోసం జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా జాతాలు డప్పు చప్పులతో ఆలపించిన గీతాలు ప్రజలను ఎంతగానో ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర నాయకురాలు రమాదేవి, జిల్లా నాయకులు మజుందార్, ఎన్ బాబూరావు, వసంత రావు, పలువురు అంగన్‌వాడీ, ఆశా, విఓఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రావెల్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు మండలం నాగులపాలెంలో రోటరీ అనుబంధంగా ఏర్పడిన రోటరీ కమ్యునిటీ క్రాస్ ఆధ్వర్యంలో గ్రామంలో రోడ్డుకిరువైపులా మార్జిన్స్‌లో రూ.లక్షతో గ్రావెల్ తోలే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసి సుధారాణి, గ్రామ కార్యదర్శి పి శ్రీనివాసరావు, రోటరీ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసరావు, పి సదానందరెడ్డి, పి రాఘవయ్య, కొల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు

సీఐటీయూ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

జనవరి 2 నుంచి 4 వరకు భీమవరంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఉమా మహేశ్వర రావు అన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి వరకు కుప్పం నుంచి భీమవరం వరకు కొనసాగుతున్న కార్మిక చైతన్య రథం శుక్రవారం బాపట్ల రథం బజారుకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఉమా మహేశ్వరరావు మాట్లాడారు. కార్మికులందరికీ కనీస వేతనం నెలకు రూ.26 వేలు అమలు చేయాలన్నారు. కార్మికులకు బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. స్కీమ్ వర్కర్స్‌ను కార్మికులుగా గుర్తించాలన్నారు. బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట మార్చి, మడమ తిప్పారని చెప్పారు. ఒకటో తేదీ జీతాలు ఇవ్వని పతిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగం సంస్థలు అమ్ముతుంటే మద్దతు సహేతుకం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర సభ్యులు రమాదేవి, జే శామ్యూల్, పార్టీ నాయకులు బి తిరుమల రెడ్డి, నూతలపాటి కోటేశ్వరరావు, కే నాగేశ్వరరావు, వై. భాస్కరరావు, నిరంజన్, వై శ్రీనివాసరావు, బుచ్చి రాజు, ఎస్ యోగానంద్, శాఖ కార్యదర్శి ఎస్ఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై పోరాడతాం: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-చీరాల

విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ పనిచేస్తుందని బాపట్ల జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఆర్య అన్నారు. ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన ఎస్ఎఫ్ఐ పతాకాన్ని చీరాల పట్టణ అధ్యక్షులు కుమార్ ఎగరవేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ 1970 డిసెంబర్ 27 నుంచి 31 వరకు కేరళ త్రివేండ్రంలో జరిగిన అఖిల భారత విద్యార్థుల సమావేశంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ను స్థాపించారని, నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. విద్యలో మతోన్మాదం కాషాయీకరణ, ఆర్ఎస్ఎస్ ఎజెండాకు అనుకూలంగా తీసుకొస్తున్న నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు క్లేమంత్, విక్కీ హర్ష, విద్యార్థినులు పాల్గొన్నారు.

న్యూఇయర్'ను ప్రశాంతంగా జరుపుకోండి: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దేశంలో కోవిడ్ కేసులు వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజా భద్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. బాపట్ల జిల్లాలో నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతి యుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఆకతాయి పనులకు పాల్పడకుండా, ఎదుటివారిని ఇబ్బంది పెట్ట కుండా చూడాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మద్యం మత్తులో ఎవరైనా వాహనాలు నడిపితే అదుపులోకి తీసుకొని జరిమానా వేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయవద్దన్నారు. ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే వారిని ఉపేక్షించమని అన్నారు. బాణాసంచా కాల్చడం, డీజే సౌండ్స్ ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగాలకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని యువత శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులు డిసెంబర్ 31 శనివారం రాత్రి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యమైన కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని, మద్యం మత్తులో ఎవరైనా వాహనాలు నడిపినా, బైక్‌ల సైలెన్సర్లు తీసివేసి రణగొణ ధ్వనులను సృష్టిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరైనా వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చెయ్యాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.


బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నేడు పెట్లూరుకు చంద్రబాబు రాక

- మృతుని కుటుంబాన్ని పరామర్శించనున్న టిడిపి అధినేత
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-కొండపి

కందుకూరు బహిరంగ సభలో ప్రమాదవశాత్తు మరణించిన కొండపి మండలం పెట్లూరు గ్రామానికి చెందిన ఈదమూరి రాజేశ్వరి కుటుంబాన్ని పరామర్శించడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు శనివారం నాడు వస్తున్నారని కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం నాడు పెట్లూరు గ్రామానికి వెళ్లి అక్కడ పరిసరాలను పరిశీలించారు. చంద్రబాబునాయుడు వస్తున్న సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ముందుస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. చంద్రబాబునాయుడు పెట్లూరు గ్రామానికి మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో వచ్చి రాజేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని, కుటుంబసభ్యులను పరామర్శిస్తారని అన్నారు. అనంతరం రూ.15 లక్షల చెక్కును అందజేస్తారని తెలిపారు. చంద్రబాబునాయుడు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే స్వామి

పెట్లూరుకు జరుగుమల్లి అడ్డరోడ్డు నుంచి చిర్రికూరపాడు, కామేపల్లి, కొండపి మీదుగా పెట్లూరు వస్తారని తెలిపారు. అనంతరం పెట్లూరు నుంచి తిరుగు ప్రయాణం కొండపి మీదుగా కె.ఉప్పలపాడు, టంగుటూరు, ఉండవల్లి వెళతారని అన్నారు.

పెట్లూరు గ్రామాన్ని సందర్శించిన డిఎస్‌పి

నారా చంద్రబాబునాయుడు కొండపి మండలం పెట్లూరు గ్రామానికి వస్తున్న సందర్భంగా దర్శి డిఎస్‌పి, కనిగిరి ఇన్‌ఛార్జి డిఎస్‌పి వి.నారాయణ స్వామిరెడ్డి శుక్రవారం గ్రామాన్ని పరిశీలించారు. చంద్రబాబునాయుడు వచ్చే వాహనాలకు ఏర్పాట్లు, వచ్చే నాయకులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కొండపి సర్కిల్ సిఐ మాతంగి శ్రీనివాసరావు, కొండపి ఎస్ఐ కె.రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి బూచేపల్లి ట్రస్టు సహకారం

ప్రజాశక్తి-చీమకుర్తి

విద్యాభివృద్ధికి బూచేపల్లివెంకాయమ్మసుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సహకారం అందిస్తున్నట్లు జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని బూచేపల్లి కోటిరెడ్డి సుబ్బమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌ఒన్ స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, వైసిపి మండల నాయకులు జి ఓబులరెడ్డి, చిన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయులు భాస్కరశాస్త్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరిశి: వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడని నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దరిశి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. దరిశి

జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందజేస్తున్న బూచేపల్లి


మండలంలోని కొత్తపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆల్ ఇన్ ఒన్ స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు. అంతకు ముందు తాళ్లూరు మండలం, బొద్దికూరపాడు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో కూడా విద్యార్థులకు ఆల్ ఇన్ ఒన్ స్టడీ మెటీరియల్, 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లను బూచేపల్లి పంపిణీ చేశారు. కార్యక్రమాలలో ఎంపిడిఒలు కె. కుసుమకుమారి, యుగకీర్తి, షేక్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టరు డాక్టర్ ఎస్ఎం బాషా, వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, ఎంపిటిసి సుబ్బారెడ్డి, సర్పంచ్ రాము, ఉప సర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, నాయకులు పులి అంజిరెడ్డి పాల్గొన్నారు.

'యువగళం' పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కనిగిరి

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27 నుంచి కుప్పం నుంచి ప్రారంభించనున్న యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలియజేశారు. పాదయాత్రకు సంబంధించిన ప్రచార కరపత్రాన్ని ఆయన అమరావతి గ్రౌండ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 100కు పైగా నియోజకవర్గాలలో 400 రోజుల పాటు 4 వేల కి.మీ.ల పాదయాత్ర సాగుతుందని తెలిపారు. సంక్షేమం పేరుతో సంక్షోభ పాలనను అందిస్తున్న జగన్ సర్కార్‌ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉగ్రనరసింహారెడ్డి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉగ్రనరసింహారెడ్డి

ఉన్నారని విమర్శించారు. సమావేశంలో టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమళ్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, షేక్ ఫిరోజ్ పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-కొమరోలు

అలిశెట్టి బాల వెంకటేశ్వర్లు పెద్ద కుమారుడైన అలిశెట్టి వెంకట సాయి రాజేష్ తన పుట్టినరోజు సందర్భంగా తాను దాచుకున్న రూ.ఐదు వేలను కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న జ్యోతి అనే మహిళకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బాలుడిని అతడి తండ్రి వెంకటేశ్వర్లు, స్థానికులు అభినందించారు.



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం



ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ప్రజాశక్తి-2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, సర్పంచ్‌లు వల్లభనేని పవన్ కుమార్, వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు పిచ్చయ్య యాదవ్, వెంకటేశ్వర్లు, బాల కాశయ్య, లక్ష్మయ్య, ప్రజాశక్తి విలేకర్లు వెన్నా శ్రీనివాసరెడ్డి, అల్లు వీరారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



దర్శిలో ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

దర్శిలో..

దర్శి: ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దరిశి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టరు ఎస్ఎం బాషా, సర్పంచులు రాము, సుబ్బారెడ్డి, ఎంపిటిసి సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చీమకుర్తిలో ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తిలో..

చీమకుర్తి: ప్రజాశక్తి క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి స్థానిక బూచేపల్లి నివాసంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, వైసిపి మండల నాయకులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె యస్‌దాని పాల్గొన్నారు.



గిద్దలూరులో ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అన్నా

గిద్దలూరులో..

గిద్దలూరు: ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పట్టణంలోని కాశినాయన కుంట వద్ద ఉన్న ఎమ్మెల్యే అన్నా నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి శ్రీనివాసులు, వైసీపీ నాయకులు రోషిరెడ్డి, యర్రం వెంకట రామిరెడ్డి, పాముల శ్రీకాంత్ యాదవ్, కావేటి ఈశ్వర్, నంద్యాల బాలుయాదవ్, ప్రజాశక్తి విలేకరి మద్దిరాల శేషగిరి పాల్గొన్నారు.

వైసిపిది దుర్మార్గపు పాలన: కందుల

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలో వైసిపి పాలనలో అభివృద్ధి వెనక్కి వెళ్లిందని, దుర్మార్గ పాలన సాగుతోందని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో దుర్మార్గ పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27వ తేదీ నుంచి నాలుగు వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపడుతున్నారన్నారు. యువగళం పేరుతో చేపడుతున్న ఈ పాదయాత్రలో యువత పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రానుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వక్కలగడ్డ మల్లికార్జునరావు, తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, షేక్ మౌలాలి, కొప్పుల శ్రీనివాసులు, జవ్వాజి రామాంజులరెడ్డి పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృష్ణారెడ్డి విశేష కృషి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యాభివృద్ధికి విశ్రాంత ఉపాధ్యాయుడు కనుబత్తి కృష్ణారెడ్డి పంతులు ఎంతో కృషి చేశారని రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాపిని శంకరరావు తెలిపారు. కొప్పోలు గ్రామంలో విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి సంస్మరణ సభ శుక్రవారం రాత్రి నిర్వహించారు. తొలుత కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కృష్ణారెడ్డి పంతులు ఉపాధ్యాయునిగా, రంగస్థల కళాకారునిగా, వామపక్షాల అభిమానిగా అనేక సేవలందించారన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నూనె మోహనరావు, బొడ్డపాటి రాఘవరావు, మల్లయ్య పంతులు, కనుబత్తి శ్రీనివాసరావు, కాట్రగడ్డ నాగేశ్వరరావు పాల్గొన్నారు. సభ అనంతరం ఛైర్మన్ సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

ప్రజాశక్తి-గిద్దలూరు

మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని సెయింట్ జాకోబ్స్ ఎయిడెడ్ అండ్ హైస్కూల్ నాడు ఎనిమిదో తరగతి విద్యార్థులకు కరస్పాండెంట్ రమేష్ బాబు బైజూస్ ఒప్పంద ట్యాబులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, నాగరాజు, ఉపాధ్యాయులు సింగరయ్య, షేర్‌ఖాన్, గోపాలకష్ణ పాల్గొన్నారు.

ఆ పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలి: సిపిఐ

ప్రజాశక్తి-పామూరు

ప్రజల ఓట్లతో గెలిచి ప్రజల సమస్యలు పట్టని ఏ పార్టీకైనా ప్రజలే బుద్ధి చెబుతారని సిపిఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరురోడ్‌లోని సిపిఐ 98వ వార్షికోత్సవ ముగింపు సభ ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సయ్యద్ మౌలాలి, సుబ్బారావు, షేక్ మస్తాన్‌రావు, పి. మస్తాన్‌రావులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

ప్రజాశక్తి-పెద్దారవీడు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మార్కాపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి రమేష్ సూచించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా పెద్దారవీడులో మార్కాపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి రమేష్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ ఇజ్రాయిల్, పెద్దరాయుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సుభాని, ఆరోగ్య కార్యకర్త విజయలక్ష్మి పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-తర్లుపాడు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు. తర్లుపాడు గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, తర్లుపాడు, కొనకనమిట్ల, మార్కాపురం క్లస్టర్ ఇన్‌చార్జిలు కుందురు కాశిరెడ్డి, సాధం వీరయ్యయాదవ్, రామాంజనేయులురెడ్డి పాల్గొన్నారు.



క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ప్రభుత్వ పాఠశాలలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు, జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి.హరిబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



ట్యాబులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఇష్టపడి చదివితే ర్యాంకులు: ఎంపిపి

ప్రజాశక్తి-పామూరు

విద్యార్థులు ఇష్టంతో చదివితే ర్యాంకులు సాధించగల రని ఎంపిపి గంగసాని లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీరభద్రపురం జడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్ పంపిణీ కార్యక్రమం హెడ్‌మాస్టర్ సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వువ్వాడి వెంకటసుజాత, వైసిపి నాయకులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, వైస్ ఎంపిపి వువ్వాడి రాంబాబు, జడ్‌పిటిసి చప్పిడి సుబ్బయ్య, విద్యాకమిటీ చైర్మన్ ఆదిలక్ష్మమ్మ, కె.రామిరెడ్డి, నాసర్‌రెడ్డి, ఆదినారాయణ, ప్రభాకర్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పశుపోషకులకు అవగాహన

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని పెట్లూరులో గొర్రెలు, పశుపోషకులతో పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి బేబీరాణి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యమ్రకంలో కొండపి ఏడీ డాక్టర్ రవికుమార్, కె.ఉప్పలపాడు డాక్టర్ యు.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

30 శాతం పూర్తయితే సౌకర్యాలు

ప్రజాశక్తి-కొండపి

జగనన్న ఇళ్ల కాలనీల్లో 30 శాతం ఇళ్లు నిర్మించుకున్న చోట అన్ని సౌకర్యాలూ వస్తాయని మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ తెలిపారు. శుక్రవారం నాడు కొండపి మండలంలోని నెన్నూరుపాడు గ్రామంలో ఉన్న లేఔట్‌లను పరిశీలించిన తరువాత సచివాలయంలో లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, యంపిడివో బ్రహ్మయ్య, తహశీల్దారు పి.సింగరావు, హౌసింగ్ ఏఈ పి.భూపతి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

బిళ్లగొంది పాఠశాలలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని బిళ్లగొంది పెంట ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం వెంటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కోటానాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కోటా నాయక్, వైద్య సిబ్బంది నాగేంద్ర రెడ్డి, భాస్కర్, మల్లిక, పిల్లి ఆవులయ్య, నాగలక్ష్మి, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పత్రాలు ఎంతో ఉపయోగం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రగతి పత్రాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని ఎంఈవో పి ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం మండలంలోని వేగినాటి కోటయ్య నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రగతి పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులకు, ఆయాలకు నూతన సంవత్సరం సంధర్భంగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శామ్యూల్, ఉపాధ్యాయులు రజియా, విజయలక్ష్మి, సిఆర్‌పిలు యల్లయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గొట్లగట్టులోని ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు మొత్తం 139 ట్యాబులను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, గొట్లగట్టు గ్రామ సర్పంచ్ పి.సుఖదేవ్, వైస్‌సర్పంచ్ కోనేటిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, గాజులపల్లె సర్పంచ్ అంజయ్య, గ్రామ వైఎస్ఆర్‌సిపి యువ నాయకులు నాగం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు గురుస్వామి పాల్గొన్నారు.

క్యాబ్‌డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలకసంస్థలో పనిచేసే క్యాబ్ ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావుకు శుక్రవారం విన్నవించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్యాబ్ ఆటో డ్రైవర్ల కొరకు ఏర్పాటు చేసిన మెకానిక్ షేక్ బాషా విధి నిర్వహణలో యాక్సిడెంట్ జరిగి కాలు విరిగి ఇబ్బంది పడుతున్నారని, ఏజన్సీ నుంచి, కార్పొరేషన్ నుంచి ఆయన్ను ఆదుకోవాలని కోరారు. డ్రైవర్ల అందరికి పిఎస్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. డ్రైవర్ల నియామక సమయంలో ఏజన్సీ వాళ్లు చెప్పిన విధంగా వేతనాలు, పని గంగలు అమలు చేయాలని కోరారు. నెలకు రెండు సెలవులు ఇచ్చే విధానం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.



కమిషనర్‌కు సమస్యలు విన్నవించుకుంటున్న క్యాబ్ డ్రైవర్లు

మోడల్ స్కూల్ రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మోడల్ స్కూల్ ఎస్ఎంసీ కమిటీ సమావేశం ప్రిన్సిపాల్ వివి రమణయ్య అధ్యక్షతన శుక్రవారం పాఠశాలలో జరిగింది. విద్యార్ధుల స్థితిగతులు, సమస్యలపై తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు సమావేశం నిర్వహించి చర్చించారు. అధ్వానంగా, ప్రమాదకరంగా ఉన్న రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించేందుకు తల్లిదండ్రులు సహకారం అందించేందుకు తీర్మానం చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వివి.రమణయ్య, ఎస్ఎంసీ చైర్మన్ గోపిశెట్టి బాలచెన్నారావు, వైస్‌చైర్మన్ మహదేవయ్య మాట్లాడుతూ రోడ్డు మరమ్మతులను జనవరి మొదటివారంలో మొదలుపెట్టి త్వరితగతిన పూర్తి చేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, నారాయణ, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ సమావేశంలో తల్లిదండ్రుల తీర్మానం




ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న కమిటీ

సంక్షేమ పథకాల్లో కోటా పద్ధతికి స్వస్తి

- అర్హతకే ప్రాధాన్యత - శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి వెల్లడి

ప్రజాశక్తి-తర్లుపాడు

ప్రభుత్వాలు పేదలకు అందించే సంక్షేమ పథకాలు గత 70 సంవత్సరాలుగా కోటా పద్ధతిలో అందజేసేవారని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. యువనేత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలో నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హత ఆధారంగా 100శాతం లబ్ధిదారులకు అందజేసే వ్యవస్థను తయారు చేశారన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో తర్లుపాడు మండలంలోని అన్ని సచివాలయాల వాలంటీర్లు మరియు కన్వీనర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మిరామసుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్దమస్తాన్, ఎంపీటీసీలు అంకమ్మ, దేవిరెడ్డి పార్వతి, సర్పంచులు పల్లెపోగు వరాలు, తాడి రమణారెడ్డి, జనుమాల జాన్‌రత్నం, ఘంట వెంకట్‌రెడ్డి, షేక్. షాజహాన్, నవ్య, గాయం శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కుందురు సత్యనారాయణరెడ్డి, తిరుమల పెద్దబాలసుబ్బమ్మ, మాజీ ఎంపీపీ దూదేకుల మీరావలి, తర్లుపాడు వైస్ సర్పంచ్ వెన్నా సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి



లేఅవుట్లను పరిశీలిస్తున్న డ్వామా పీడీ సీనారెడ్డి

జగనన్న లేఅవుట్ల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని తోకపల్లి గ్రామంలోని జగనన్న లేఅవుట్‌లను జిల్లా డ్వామా పీడీ, పెద్దారవీడు మండలం స్పెషల్ ఆఫీసర్ కె.సీనారెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం గృహ లబ్ధిదారులతో మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. బిల్లులు కూడా వెంటనే మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మండలంలోని వైడిపాడు గ్రామంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎపిఓ సాంబశివయ్య, ఏపీఎం శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఇ శ్రావ్య, వర్క్ఇన్స్పెక్టర్‌మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

జగనన్న కాలనీలో ఇబ్బందులపై నివేదిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని జగనన్న కాలనీల్లో ఇబ్బందులపై జిల్లా అధికారులకు నివేదిక పంపిద్దామని శుక్రవారం నాడు మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్ణయించారు. సోమరాజుపల్లి పంచాయతీ పరిధిలోని ఊళ్లపాలెం రోడ్డులోని జగనన్న కాలనీలను అధికారుల బందం సందర్శించింది. జగనన్న కాలనీలో రెండు నెలల నుంచి సమస్యలు ఉన్నాయని, వీటన్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. కార్యక్రమంలో మండలపరిషత్ అభివద్ధి అధికారి షేక్ జమీఉల్లా, గహ నిర్మాణ శాఖ ఏఈ నాగరాజు, పంచాయతీరాజ్ ఏఈ కోటా శ్రీహరి, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.



వరికూటిని పరామర్శిస్తున్న ఎన్ఆర్ఐ సోదరులు

'వరికూటి'కి ఎన్ఆర్ఐ సోదరుల పరామర్శ

ప్రజాశక్తి-కురిచేడు

మాజీ జడ్‌పిటిసి వరికూటి వెంకటేశ్వర్లును శుక్రవారం జనసేన నేత వరికూటి నాగరాజు సోదరులు జర్మనీకి చెందిన ఎన్ఆర్ఐలు వరికూటి సుధాకర్‌బాబు, వరికూటి సురేష్‌బాబు పరామార్శించారు. ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన వెంకటేశ్వర్లు సతీమణి రాజేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దర్శి పట్టణ జనసేన నాయకులు షేక్.ఇర్షాద్, మాదంశెట్టి సాయి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ రాఘవేంద్ర

ఇంజనీరింగ్ రంగంలో పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి


ప్రజాశక్తి-టంగుటూరు

ఇంజనీరింగ్ విద్యార్థులు తమ ఆలోచన, నైపుణ్యాలపై అడ్వాన్స్ డ్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వరంగల్ నీట్ ప్రొఫెసర్ జి.రాఘవేంద్ర సూచించారు. శుక్రవారం స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్, ఆటోమొబైల్ విభాగాల విద్యార్థుల కెరీర్ నిర్మాణ అవకాశాలపై ఒక రోజు వర్క్ షాప్ జరిగింది. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ జివికె మూర్తి, మెకానికల్, ఆటోమొబైల్ విభాగాధిపతులు జి కొండయ్య, వి శివప్రసాద్, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్ ఆర్ వీరాంజనేయులు, ఏఓ ఎం రమణబాబు, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

యువతకు ఉపాధి ఏదీ?: టిడిపి

ప్రజాశక్తి-వెలిగండ్ల

2023 జనవరి 27న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే యువ గళం పాదయాత్ర ద్వారానైనా వైసీపీ ప్రభుత్వం కళ్లు తెరిచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని దివంగత నేత ఎన్‌టిఆర్ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



శివప్రసాద్ దంపతులను సన్మానిస్తున్న అధికారులు, రైతులు

శివప్రసాద్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-పొదిలి

పొగాకు బోర్డులో సుదీర్ఘ కాలం పాటు రైతులకు శివప్రసాద్ చేసిన సేవలు అభినందనీయమని వేలం నిర్వహణాధికారులు అన్నారు. శుక్రవారం స్దానిక వేలం కేంద్రంలో గత ఐదు సంవత్సరాలుగా సీనియర్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా, ఇన్‌ఛార్జీ ఫీల్డ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న తాళ్లూరి శివ ప్రసాద్ ఉద్యోగ విరమణ సభ వేలం నిర్వహణాధికారి జి గిరిరాజ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా శివప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఒంగోలు వేలం కేంద్రం నిర్వహణాధికారులు ఎం.రవికాంత్, కె.రామకృష్ణ, ఐటిసి మేనేజర్ జి.వెంకటరావు, పిఎస్ఎస్ మేనేజర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

రూ.35 లక్షలతో సర్క్యూట్ బ్రేకర్ నిర్మాణం

ప్రజాశక్తి-పంగులూరు

బూదవాడ ఫీడర్ లైన్ నిర్మాణం కోసం, శుక్రవారం పంగులూరు లోని విద్యుత్ సబ్ స్టేషన్లో వైసిపి అద్దంకి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య శంకుస్థాపన చేశారు. విద్యుత్ సరఫరాలో మండల ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా, ఈ ఫీడర్ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు మాట్లాడుతూ, పంగులూరు సబ్ స్టేషన్‌లో చందలూరు ఫీడర్‌పై బూదవాడ లైను కూడా ఉందని, దీనివలన సబ్ స్టేషన్‌లో సమస్యలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించాలంటే ఇబ్బంది పడుతున్నామని, ఈ ఇబ్బందులు తొలగించేందుకు బూదవాడకు ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేసి, లైన్ ను నిర్మిస్తున్నామని అన్నారు. ఇప్పుడు



బూదవాడ ఫీడర్ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న బాచిన కృష్ణ చైతన్య

బూదవాడ లైన్ కింద బూదవాడ, చిన్న మల్లవరం, కల్లంవారిపాలెం గ్రామాలు, చందలూరిపేట కింద చందలూరు, ఆరికట్లవారిపాలెం గ్రామాలు ఉంటాయని అన్నారు. 35 లక్షల రూపాయల వ్యయంతో, సర్క్యూట్ బ్రేకర్‌ను నిర్మిస్తున్నామని, మూడు కిలోమీటర్ల లైన్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తున్నామని చెప్పారు. కళ్లంవారిపాలెం, చిన్న మల్లవరం, బూదవాడ గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగించాలని, మండల వైస్ ప్రెసిడెంట్ ఎర్రం శ్రీనివాసరెడ్డి అనేకమార్లు తమ దృష్టికి తీసుకు వచ్చాడని, కృష్ణ చైతన్య కూడా మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేశాడని మస్తాన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ సత్యనారాయణరావు, ఏఈ ఆంజనేయులు, వైసిపి మండల కన్వీనర్ ఎర్రం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా.. తెలుగు మూలప్రతుల ఖిల్లా

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల జిల్లా తెలుగు మూలప్రతుల ఖిల్లా అని రచయిత జిఎస్ఎస్ దివాకర్‌దత్ అభివర్ణించారు. అద్దంకి పద్య శాసనం బాపట్ల జిల్లాకు తలమానికంగా నిలుస్తుందని ఆయన చెప్పారు. తెలుగు పద్యానికి పట్టం కట్టిన బాపట్ల జిల్లా ఆంధ్రుల మదిలో ప్రత్యేక స్థానాన్ని అలంకరిస్తుందని ఆయన అన్నారు. శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో బాపట్ల టౌన్ హాల్లో జరిగిన అద్దంకి పద్యశాసన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంస్కృత భాష పెత్తనాన్ని ధిక్కరించి ఆనాడే తెలుగు పద్యాలను శాసనాలకు కెక్కించిన పండరంగడికి తెలుగుజాతి రుణపడి ఉండాలని దత్ పేర్కొన్నారు. తెలుగు భాషలో వెలువడిన మొట్టమొదటి మూడు పద్య శాసనాలు పండరంగడు వేయించినవేనని ఆయన వివరించారు. ఛందోబద్ధ తెలుగు కవిత్వానికి ఆయన శాసనాలు శ్రీకారం చుట్టాయని తెలిపారు. సదస్సుకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె మాల్యాద్రి అధ్యక్షత వహించారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ నూతన బాపట్ల జిల్లా తెలుగు తల్లికే కాక తెలుగు పద్యానికి కూడా పుట్టినిల్లుగా అలరారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంకా బాపట్ల నేర విభాగ డిఎస్‌పి గోలి లక్ష్మయ్య, బాంబే అను పరిశోధనా స్థాన విశ్రాంత సైంటిస్ట్ న్యూటన్ నథానియేల్, కె రమణ కుమార్, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు బీమా సాయం పంపిణీ

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామం కస్తూరిబాయి నగర్‌కు చెందిన ఎద్దు సామేలు కుమారుడు ఎద్దు రాజేష్ అకాల మరణం చెందగా, వైఎస్ఆర్ బీమా కింద మంజూరయిన లక్ష రూపాయలకు గాను ముందుగా మట్టి ఖర్చుల నిమిత్తం శుక్రవారం పది వేల రూపాయలు ఎద్దు రాజేష్ భార్య ధనలక్ష్మికి నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తమ గ్రామానికి చెందిన ఎద్దు రాజేష్ అకాల మరణం చెందిన వెంటనే లక్ష రూపాయలు బీమా కింద మంజూరు



మట్టి ఖర్చుల నగదు అందజేస్తున్న ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

చేసినందుకు ధన్యవాదాలు తెలుపు తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కుంటా రత్నబాబు, వైసీపీ నాయకులు సూరగాని దుర్గా ప్రసాద్, జీలాసెగు తిరుపతయ్య, దాసరి రాజు, మాణిక్యమ్మ,ఎద్దు సోమేలు, మరియదాసు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పుట్టంరాజుకు సాహితీ మిత్రమండలి సత్కారం

ప్రజాశక్తి-అద్దంకి

నెల్లూరు సర్వేపల్లి వారి గురుప్రపూర్ణ పురస్కారాన్ని, తానా చైతన్య సమితి ఉత్తమ సేవా పురస్కారాన్ని, 5వ ప్రపంచ తెలుగు మహాసభలలో సభామిత్ర పురస్కారాన్ని సృజన సంస్థ అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి అందుకున్న సందర్భంగా శు క్రవారం సాయంత్రం పట్టణంలోని రామసుశీల నిలయంలో సత్కార సభ జరిగింది. ఈ సభకు లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ సొంత ధనం వెచ్చించి సాహిత్య సంస్థల, సేవాసంస్థల అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడుతున్నారని అన్నారు. వారి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాహితీవేత్తలను, కళాకారులను సన్మానిస్తున్నారని, జన్మస్థలంలోని పాఠశాలలను దత్తత తీసుకొని వాటి భౌతికాభివృద్ధికి ఆర్థికంగా తోడ్పడుతున్నారని అన్నారు. సాహితీ



పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

మిత్రమండలి సభ్యులు లక్కరాజు చంద్రశేఖర్, కె పోలిరెడ్డి, చుండూరి మురళీసుధాకర్, లక్కరాజు శ్రీనివాసరావులు శ్రీరామచంద్రమూర్తిని, వారి ధర్మపత్నిని నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వి రాఘవరావు, అద్దంకి లేవి ప్రసాదు, కరి రామయ్య, డివిఎం సత్య నారాయణ, వామరాజు వెంకటేశ్వర్లు, ఒరుగంటి శ్రీనివాసరావు, మిట్టా కామేశ్వరరావు, కొండ కాపూరి కుమార్, ఎం సర్వేశ్వరరావు, వర్మం సీతారామశాస్త్రి, ఎన్ రాఘవ పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్లను ప్రారంభించాలి: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్



వినతి పత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బాపట్ల జిల్లా రేపల్లె నియోజక వర్గంలోని నిజాంపట్నం అడవులదీవి, నక్షత్ర నగరం, కొత్తపాలెం, సింకపాలెం, నగరంలో ఉన్న వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టళ్లను వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. బాపట్ల జిల్లా కార్యాలయంలో డిడి అందుబాటులో లేకపోవడంతో సూపరింటెండెంట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ.. గత మూడేళ్ళ కరోనా కారణంగా బీసీ సంక్షేమ హాస్టల్ మూసివేశారని, కనీసం ఈ విద్యా సంవత్సరం కూడా హాస్టల్ ప్రారంభించకుండా కాలయాపన చేస్తూ ఇప్పుడు పూర్తిగా హాస్టళ్లను మూసివేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో అధికారులు ఇష్టానుసారంగా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం హాస్టల్స్ మూసివేసే ప్రక్రియను చేపట్టారని, దీనిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ముగియ వస్తున్నా ఇంకా హాస్టల్ ప్రారంభించకపోవడం, విద్యార్థులకు అందించాల్సిన అనేక సౌకర్యాలను అందించకపోవడం, నిధులను దుర్వినియోగం చేయడమేనని అన్నారు. వెంటనే హాస్టల్స్ ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులో తీసుకురావాలని, ఏ ఒక్క హాస్టల్ మూసివేసినా ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరుకోదని హాస్టల్ ప్రారంభానికి వెంటనే ప్రకటన చేయకపోతే ఎస్ఎఫ్ఐ కలెక్టరేట్‌ను ముట్టడిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వాసు, దినేష్ పాల్గొన్నారు.

రైతులందరూ ఈకేవైసీ చేయించుకోవాలి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు అక్తర్ హుస్సేన్ తెలిపారు. శుక్రవారం స్థానిక రాం బొట్లపాలెం గ్రామ రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు పంట నమోదు గురించిన శిక్షణ కార్యక్రమంలో ఏడిఏ పాల్గొన్నారు. ప్రస్తుత రబీ సీజన్లో కూడా రైతులందరూ తమ పంట నమోదు చేయించుకోవాలని అదేవిధంగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మిద్దె తిరుపతమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యాపక దర్శినితో ప్రయోజనం

ప్రజాశక్తి-నిజాంపట్నం

యుటిఎఫ్ రూపొందించిన డైరీ, అధ్యాపక దర్శిని, ఉపాధ్యాయ ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారి కే హరిబాబు అన్నారు. శుక్రవారం నిజాంపట్నం మండల విద్యా వనరుల కేంద్రంలో యుటిఎఫ్ డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్, అధ్యాపక దర్శినీయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అధ్యాపకదర్శినిలో జీవోలు ఉద్యోగ ఉపాధ్యాయ రంగానికి వృత్తిపరంగా ఎంతగానో ఉపయోగపడతాయని ప్రభుత్వ ఉద్యోగులు దీనిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షులు సిహెచ్ బాపయ్య మాట్లాడుతూ నిజాంపట్నం మండలంలోని ఉపాధ్యాయులందరికీ ఉచితంగా క్యాలెండర్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించడానికి యుటిఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ కోశాధికారి అబుల్ మాలిక్, సిపిఎస్ కన్వీనర్ బివి రమణ, జిల్లా కౌన్సిలర్ డి హరిబాబు, హుస్సేను, సహదేవుడు, సుబ్రహ్మణ్యం, ప్రసాదు, సుభాని ఖాన్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్, అధ్యాపక దర్శినిలను ఆవిష్కరించిన నిజాంపట్నం ఎంఈఓ కే హరిబాబు

రాష్ట్ర మహాసభలు జయప్రదం చెయ్యండి

ప్రజాశక్తి-రేపల్లె

సిఐటియు రాష్ట్ర మహాసభలు భీమవరంలో జనవరి 2-4 వరకు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర మహాసభలు జయప్రదం కోసం ప్రచార జాతా రేపల్లెకి వస్తుందని, ఈ జాతాను జయప్రదం చేయాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అని జిల్లాలు పర్యటిస్తూ శనివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర ప్రచారజాత రేపల్లె వస్తుందని అన్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ ప్రచారజాతాలో భాగంగా రేపల్లె బస్‌స్టాండ్ సెంటర్లో జాతాలో వచ్చిన రాష్ట్ర నాయకులు ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు జె ధర్మరాజు, డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ట్యాబ్ అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-సంతమాగులూరు

విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్యను అందించడం కోసం, బైజ్యూస్ ద్వారా సాంకేతిక విద్యా విధానాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారని పుట్టావారిపాలెం గ్రామ సర్పంచి, మరియు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్నెబోయిన గురుయాదవ్ తెలిపారు. శుక్రవారం మండలం లోని పుట్టావారిపాలెం గ్రామంలోని ఎంపియుపి పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయన ట్యాబ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ ఎస్‌కె వలి, ప్రధానోపాధ్యాయురాలు తిరుపతమ్మ, ఉపాధ్యాయులు శేఖర్ బాబు, ద్రాక్షావలి, అంజలిబాయి, సుమతి తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

కిమ్స్ వైద్య శిబిరానికి 200 మంది హాజరు

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరులో గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర శుక్రవారం నిర్వహించిన కిమ్స్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి షుమారు 200 మంది రోగులు హాజరైనట్లు వైద్య శిబిరం సమన్వయకర్త తాళ్ళూరి రామాంజనేయులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రామాంజనేయులు పాల్గొని రోగులకు షుగరు, బిపి, ఈ.సి.జి పరీక్షలు నిర్వహించి వారికి ఒక వారం రోజులకు సరిపడా మందులను అందజేశారు. మెరుగయిన వైద్య పరీక్షల కోసం 25 మంది రోగులను ఒంగోలు కిమ్స్ వైద్యశాలకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో పంగులూరు గ్రామ సర్పంచ్ గుడిపూడి నాగేంద్రమ్మ, కిమ్స్ హాస్పిటల్ పిఆర్ఓ పి కాలేషావలి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-పర్చూరు: చెరుకుపల్లికి చెందిన గడ్డిపాటి నాగరాజు, చంద్రజ కుమార్తె రితిక పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలోని నూతలపాడు ఆశ్రయ వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశారు. జన్మదినాన్ని పురస్కరించుకొని రితిక పేరిట వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మిలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను వారం రోజుల్లో మొదలు పెట్టాలి

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో మంజూరు చేసిన ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను వారం రోజుల్లో మొదలు పెట్టాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, గహ నిర్మాణాలు, తదితర అంశాలపై కలెక్టరేట్ నుండి కలెక్టర్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ముందస్తు అనుమతి లేకుండా విధులకు డుమ్మా కొడుతున్నారన్నారు. గ్రామ వార్డు సిబ్బంది హాజరును ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు పరిశీలించాలన్నారు. సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్‌రావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, పంచాయతీ రాజ్ ఎస్.ఇ శ్రీనివాస్, గ్రామీణ నీటిసరఫరా శాఖ ఎస్.ఇ విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఎన్.ఎం.ఆర్ ఉద్యోగులకు కనీస వేతనాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఎన్.ఎం.ఆర్ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించడానికి నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ శాఖల్లో ఎన్.ఎం.ఆర్. ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచడానికి జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఎన్.ఎం.ఆర్ ఉద్యోగులకు ఉన్నత స్థాయి నైపుణ్యం కలవారికి 724 రూపాయలు, నైపుణ్యం గలవారికి 711 రూపాయలు, అర్ధ నైపుణ్యం గలవారికి రూ 602 , నైపుణ్యం లేనివారికి 512 రూపాయలుగా నిర్ణయించినట్లు కలెక్టర్ చెప్పారు. సమావేశంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివప్రసాద్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాయి జ్యోతి పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి: కుందురు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివద్ధికి పాటుపడాలని మార్కాపురం శాసన సభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో వాలంటీర్లు సచివాలయ కన్వీనర్లు సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా మార్కాపురం నాగార్జునరెడ్డి మాట్లాడారు. భవిష్యత్తులో గృహ వారధులను నియమించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకష్ణ. జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.స్వరూపరాణి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.స్వరూపరాణి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ హిందూపురం నుండి బయలుదేరిన కార్మిక చైతన్యభేరి దోర్నాల పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.స్వరూపరాణి, నరసింహారావు, జి.ఓబులు మాట్లాడుతూ జనవరి 2, 3, 4 తేదీల్లో భీమవరం పట్టణంలో సిఐటియు రాష్ట్ర 16వ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించడం జరుగుతుందని తెలిపారు. స్కీం వర్కర్లు అందరికీ కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ప్రకటించి.. ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పి వాయిదాల మీద వాయిదాలు వేయడం తప్ప ప్రాజెక్టు పురోగతి ఏ మాత్రం ముందుకు వెళ్లడం లేదన్నారు. ప్రాజెక్టును వెంటనే పూర్తిచేసి, నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేసి వారిని ఆదుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, మండల కార్యదర్శి జెడ్‌సి పోరా అరుణ్, ఎస్‌కె ముంతాజు, సుబ్బమ్మ, కోటేశ్వరి, రైతు సంఘం నాయకులు తిరుపతిరెడ్డి, మల్లయ్య, సిపిఎం నాయకులు దావీదు, యేసేబు, పిచ్చయ్య, సిపోర, పావిన్య పాల్గొన్నారు.



థెరిసమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీలక్ష్మి

థెరిసమ్మకు ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాతృమూర్తి, జార్జి విద్యా సంస్థల చైర్మన్ చెరుకూరి థెరిసమ్మ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. మంత్రి డాక్టర్ సురేష్‌ను పరామర్శించేందుకు ప్రముఖులు హాజరవుతున్నారు. శుక్రవారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీలక్ష్మి, విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ తదితరులు జార్జి అతిథిగృహానికి చేరుకున్నారు. థెరిసమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మంత్రి డాక్టర్ సురేష్‌ను పరామర్శించారు.

వాలంటీర్లకు న్యాయం చేస్తాం..

- వారి సేవలు మరువలేనివి.. - ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్



మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

'ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సారథులుగా ఉంటూ వాలంటీర్లు అందిస్తున్న సేవలు మరిచిపోలేవని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వాలంటీర్ల శ్రమను ప్రభుత్వం గుర్తించి, వారికి న్యాయం చేస్తుందన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఒంగోలు నగర, మండల సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశం శుక్రవారం ఒంగోలులోని ఎ-1 ఫంక్షన్ హాలులో జరిగింది. సమావేశంలో బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. సచివాలయ వ్యవస్థ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రిక అని తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లి.. వారి గడప వద్దనే సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇటువంటి వ్యవస్థ ఉన్నందుకు దేశమంతా మన వైపు చూస్తుందని తెలిపారు. వాలంటీర్లు ఎంతో కష్టపడుతున్నారని, గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి తాము వెళ్లినప్పుడు వాలంటీర్లు చేస్తున్న సేవలను ప్రజలు కొనియాడుతున్న విధానం అభినందనీయమని తెలిపారు. కొత్తగా వచ్చిన కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి వైసిపికి ప్రజల్లో మంచిపేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్లు వేమూరి బుజ్జి, వెలనాటి మాధవరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



లేఅవుట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఇంటి నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలి

ప్రజాశక్తి-చీమకుర్తి

జగనన్న లేఅవుట్లలో ఇంటి నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని అగ్రహారం లేఅవుట్‌లో ఇంటి నిర్మాణాలను అధికారులతో కలిసి పరిశీలించారు. 40 మంది లబ్ధిదారులు ఇంకా ఇంటి నిర్మాణాలను ప్రారంభించకపోవడంతో కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేస్తే సిమెంట్లు రోడ్లు, సైడు కాల్వలు,మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. కోటేశ్వరి అనే లబ్ధిదారుని ఇంటికి టెంకాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. బండ్లమూడి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం బండ్లమూడి సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పేరయ్య, జడ్పీ సిఈవో జాలిరెడ్డి, జిఎస్‌డబ్లుఎస్ అధికారి ఉషారాణి, ఆర్డీవో విశ్వేశ్వరరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, తహశీల్దార్ మధుసూదనరావు, ఎంపిడిఒ వండర్‌మెన్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

గిద్దలూరు రూరల్: ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నంది శ్రీనివాసులు, వెంకట రామిరెడ్డి, గోడి ఓబుల్ రెడ్డి, అనప వీరశేఖర్, సాగర్, గుర్రం దానియేలు, గంటా కష్ణారెడ్డి, జమాల్, గంగాన శ్రీనివాసులు, ప్రజాశక్తి డివిజన్ ఇన్‌ఛార్జి బత్తుల పూర్ణచంద్రరావు, విలేకరులు మద్దిరాల శేషగిరి, డివి.నరసింహమూర్తి, రంగస్వామి పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

ప్రజాశక్తి-పిసిపల్లి

సంక్షేమ పథకాలను ప్రజల్లోనికి తీసుకెళ్ళి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అత్యాల జఫన్య, జడ్‌పిటిసి పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఒకేరెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ పోలు జయరామిరెడ్డి పాల్గొన్నారు.

పెరిగిన హత్యలు..తగ్గిన రోడ్డు ప్రమాదాలు

- శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో.. - ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి మల్లికగర్గ్

జిల్లావ్యాప్తంగా గత ఏడాది కంటే ఈ ఏడాది స్వల్పంగా హత్యలు పెరిగాయని, రోడ్డుప్రమాదాలు తగ్గాయని ఎస్‌పి మల్లికగర్గ్ పేరొన్నారు. స్థానిక ఎస్‌పి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వార్షిక నివేదికను విడుదల చేశారు. ఎస్‌పి తెలిపిన వివరాల ప్రకారం..

గత ఏడాది జిల్లావ్యాప్తంగా 40 హత్యలు జరగగా ఈ ఏడాది 41 హత్యలు జరిగాయి. నేరమగు హత్యలు గతేడాది ఏడు కాగా ఈ ఏడాది నాలుగుగా ఉన్నాయి. హత్యాయత్నాలు గత ఏడాది 41 కాగా ఈ ఏడాది కూడా 41గా ఉన్నాయి. కిడ్నాప్‌లు గత ఏడాది 31 కాగా ఈ ఏడాది 20కి తగ్గాయి. మానభంగాలు గత ఏడాది 61 కాగా ఈ ఏడాది 56.. గాయపరచిన కేసులు గతేడాది 1248 కాగా ఈ ఏడాది 1193, చీటింగ్ కేసులు గతేడాది 327 కాగా ఈ ఏడాది 307, లాభం కోసం హత్యలు గతేడాది ఈ ఏడాది సమానంగా మూడుగా ఉన్నాయి. డెకాయిటీలు గత ఏడాది 5 కాగా ఈ ఏడాది కేవలం ఒకటి మాత్రమే. దోపిడీలు గత ఏడాది 8 కాగా ఈ ఏడాది 5 జరిగాయి. ఇంటి దొంగతనాలు గత ఏడాది ఈ ఏడాది సమానంగానే 176గా ఉన్నాయి. సాధారణ దొంగతనాలు కూడా గత ఏడాది 206 కాగా ఈ ఏడాది 203గా ఉన్నాయి. రోడ్డుప్రమాదాలు గత ఏడాది 1014 జరగగా అందులో 468 మంది మృతిచెందగా 1,110 మంది గాయపడ్డారు. ఈ ఏడాది 886 రోడ్డుప్రమాదాలు జరగగా అందులో 376 మంది మృతి చెందగా 1004 మంది గాయాలపాలయ్యారు. గతంలో కంటే 10 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గాయి. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌పి తెలిపారు. ప్రతి వారంలో ఒక రోజు నో యాక్సిడెంట్ డేగా నిర్వహిస్తూ.. బ్లాక్‌స్పాట్స్ వంటివి గుర్తించి బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలలో అవగాహన పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై గత ఏడాది 2.93 లక్షల కేసులు నమోదు కాగా జరిమానా రూ.5.20 కోట్లు వసూలుచేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది 3.05 లక్షల కేసులు నమోదుకాగా 6.43 కోట్ల రూపాయల జరిమానా రూపంలో వసూలు చేసినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో గత ఏడాది 856 మందిపై కేసులు నమోదు కాగా అందులో 687 మందికి శిక్ష, రూ.9.96 లక్షల రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ ఏడాది 3948 మందిపై కేసులు పడగా అందులో 1484 మందిని శిక్షించగా అందులో 155 మందికి జైలు శిక్ష విధించి జరిమానా రూ.34.55 లక్షలు విధించినట్లు తెలిపారు. ఈ ఏడాది ప్రత్యేకంగా నాటుసారాపై ప్రత్యేక దృష్టి సారించి 675 కేసులు నమోదు చేశామని, 5 వేల లీటర్లకు పైగా సారా, 3.07 లక్షల లీటర్ల బెల్లంఊట స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరికి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రూ.1.8 కోట్ల ఆర్థికసాయంతో జీవనోపాధి కల్పించే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జూదం ఆడేవారిపై ప్రత్యేక దృష్టి సారించి 339 కేసులు నమోదుచేసి రూ.49 లక్షల స్వాధీనం చేసుకున్నామన్నారు. మొబైల్‌ఫోన్లు చోరీకి గురైతే వాటిని వెంటనే పట్టుకునే విధంగా యాప్‌ను రూపొందించడంతో 3.3 కోట్ల రూపాయల విలువైన 2250 ఫోన్లు బాధితులకు అందజేశామన్నారు.